# మన దేవుడు చరిత్రకు సంబంధించినవాడు

సృష్టికర్తగా, మనం జీవించే సందర్భాన్ని దేవుడు ప్రసాదిస్తాడు. మనం భూమిమీద ఉన్నాం. ఆయనతోను, ఒకరితో ఒకరును, మరియు ప్రకృతితోను పొందికగా జీవించడానికి ఆదర్శమైన స్థలాన్ని దేవుడు మనకొరకు ఏర్పాటుచేశాడు. లోకంలోనికి పాపం ప్రవేశించిన వెంటనే "భూమిమీదనున్న పరలోకం" తొలిగిపోయింది. పాపముచేత మొదటి మానవ జంట దేవునినుండి వేరుచేయబడ్డారు. జీవితం వారికి కష్టంగా మారునట్టుగా, భూమి విరుద్ధమైన లక్షణాలను కనుపరచనారంభించింది. సాతాను హద్దుమీరి రేగ నారంభించాడు. దేవుడు సాతానులకు మధ్య మహా గొప్ప పోరు రేగింది.

నరులు తనతో సంపూర్ణ సహవాసం కోరుకునే మార్గాన్ని దేవుడు అనుగ్రహించాడు. ఆపద లేక సాహసించడం అనేది వాస్తవమయ్యింది. బాంధవ్యం అధికారపూర్వకమై ఉండడానికి అదే మార్గం, లేకున్నట్టయితే, తీర్మానించుకోగల వారి సామర్థ్యం వ్యర్థపరచ బడేదే. సంబంధం యాంత్రికంగాను, మర మనిషిలాటిదిగాను, హీనమైనదిగా ఉండేదే. ఆదాము హవ్వలు బహు ఘోరమైన తప్పు చేశారు. స్వతంత్రులుగానే తప్పు తీర్మానం చేసికొన్నారు. దాని ఫలితాలు తడబడేవిగాను, అనేకము వెనువెంట వచ్చేవిగాను మారిపోయాయ్. దేవుడు వారికి ప్రసాదించిన జీవము నొసగు ఆత్మ చెడగొట్టబడింది. పాపము చేసిననాడే ఆయననుండి వారు వేరుచేయబడ్డారు. మరణమంటే ఎడబాటు. జీవవృక్షంనుండి ఆదాము హవ్వలు వేరు చేయబడ్డారు; గనుక, భౌతికంగా, చనిపోవడానికి వారు నిర్ణయించబడ్డారు.

"అది భయంకరమైనది!" అని మనం అంటాం. వారిమీద మనం ఎలా జాలిపడతాం! ఏదియెలాగున్నా, అదే కథకుగల అంతం కాదని మనం గ్రహించాలి. వారి పాపంయొక్క ఫలితాలు కేవలం వ్యక్తిగతమయ్యినవే కాదు. విస్తరించే ప్రాబల్యం వాటికుంది. నెమ్మదిగా నున్న కొలనులో రాతివేతవలన కలిగే అలలు ఒడ్డువరకు వ్యాపించునట్టు, వారి పాపముయొక్క ఫలితాలు మన జీవితాలయొద్దకు వచ్చి చేరుకున్నాయి. శిక్ష, మరియు మరణము అందరికి విస్తరించింది. ఎందుకంటే, "అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు" (రోమా 3:23). "ఇట్లుండగా ఒక మనుష్యునిద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను" (రోమా 5:12). "కాబట్టి తీర్పు ఒక్క అపరాధమూలమున వచ్చినదై, మనుష్యులకందరికిని శిక్షావిధి కలుగుటకు" కారణమాయెను (రోమా 5:18ఎ). లెక్క

చెప్పవలసిన జీవులముగా, మనం కూడా “తోటవెలుపట నిలబడ్డాం.” వారి పతనం మన పతనానికి దారి తీసింది. దేవునినుండి వేరైన వారి స్థితి దేవునినుండి వేరయ్యే స్థితికి దోహదం చేసింది. దేవుని యెదుట మనం నిలిచి, ప్రాచీన కాలపు యెషయావలె, “అయ్యో నేను నశించితిని” అని విలపించుతూ నిలిచాం (యెషయా 6:5ఎ).

మనకు నిరీక్షణ లేదా? సాతాను యొక్క భీతిగొలిపెడి మ్యూజియంలో ప్రదర్శనా వస్తువులుగా నిలిచి యిక నాశనమవ్వడమేనా? ఆయనతో శాశ్వతమైన సహవాసం కలిగియుండగల జీవులను నిర్మించుకున్న దేవుడు విఫలమైయ్యాడనడానికి మనం నిత్యత్వపు రుజువుగా మిగిలిపోవలసిందేనా? ఇవి గంభీరమైన ప్రశ్నలే అయ్యుండగా, “లేదు” అని స్థిరమైన జవాబును కలిసి పాడే పాట రూపంలో యివ్వవచ్చు. మనం నిరీక్షణను కోల్పోన వసరం లేదు, ఎందుకంటే మన విషయంలో దేవుడు ఆశ వదలుకోలేదు. దేవుని విజయాన్ని స్థాపించి – విఫలం అనే ఆలోచనను రద్దుపరచవచ్చు. ఇవి ప్రోత్సాహకరమైన మాటలే, కాని వాటిలో సారంలేదా? వాటికి ఆధారమేదైనా ఉందా? ఇది కేవలం పనికి మాలిన ఆలోచన కాదు అనడానికి మనకు ఏ అభయముంది? జవాబు వేరొక చోటునుండి రావలసియుంటుంది. జవాబు మన యొద్దనుండి కాదు అది దేవుని యొద్దనుండే రావాలి.

గత పాఠంలో సృష్టి కార్యక్రమాన్ని గూర్చి చూచాం. ఆయన ప్రజ్ఞ ప్రసన్నత, శక్తి ప్రదర్శించబడినట్టుకూడా చూచాం. నరులు తనతో సంపూర్ణ, సహవాసంగలవారై ఉండాలనే ఆయన ఉద్దేశాన్ని గమనించాం. ఇదంతా ఆయన సృష్టి కార్యక్రమంలో భాగంగా చూచాం. దానికి తోడు, “భూతల స్వర్గం” వంటి సహవాసం యొక్క సందర్భాన్ని చూచాం. సమస్తము విఫలంగా ముగించబడిందనే తీర్మానానికి రావడం విపత్కరమైన తప్పు అయ్యుంటుంది. కఠినమైన వాస్తవాన్ని మనం అలక్ష్యం చేస్తున్నట్టున్నాం. దేవుడు కేవలం సృజించినవాడు మాత్రమే కాదు, ఆయన చరిత్రకు సంబంధించిన వాడు కూడా. సృష్టిలో ఆయన పని ఎంత ప్రాముఖ్యమో చరిత్రలో కూడా ఆయన పని మనకు అంతే ప్రాముఖ్యం. ఆయనతో నిత్యజీవం అనుభవించడానికిగాను రెండును తప్పని సరియై ఉన్నాయి. మొదటిది, ఆయన మనలను సృజించియుండకపోతే, మనం ఉండేవారం కాదు. రెండవది, తన సృష్టియొక్క చరిత్రలో ఆయన యాక్టివ్‌గా ఉండనట్టయితే, మనము నాశనానికి జోగిపోతాం.

దేవుడు చరిత్రలో పని చేస్తున్నట్టు మనకెలా తెలుసు? సృష్టిలో ఆయన పనిని మనం ఎలా తెలిసికొంటామో, చరిత్రలోను ఆయన పనిని మనం అలాగే తెలిసికొంటాం. సృష్టి ఆయన చేతి పనిని ప్రచురం చేస్తుంది; ఆయన జోక్యం ఉన్నట్టు చరిత్ర బయలు పరచుతుంది. దేవుని సృష్టి కార్యము, ఆయన చరిత్ర కార్యము అనే రెండును బైబిలునందు వర్ణించబడ్డాయి.

## చరిత్రకు వెలుపల దేవుడు

దేవునియొక్క చరిత్ర దృక్పథంకంటె బైబిలుకు ప్రాథమికమైనది మరేదీ లేదు. దేవుడు నిత్యత్వంలోను కాలంలోను కూడా నివసిస్తాడు. నిత్యత్వపు సాగరంలో కాలాన్ని ఒక

జలాంతర్గామిలా అవలోకనం చేద్దాం. మనం ఆ జలాంతర్గామిలో ఉన్నాం. మనం ప్రస్తుతానికి ఆ ఓడలోనున్న స్థలంవరకు మాత్రమే పరిమితి చేయబడియున్నాం. ఆ జలాంతర్గామిలో చరిత్ర జరుగుతూ ఉంది. ఏదియెలాగున్నా, దేవుడు ఆ జలాంతర్గామి (కాలం)లో మాత్రమే కాదు; ఆయన సముద్రములో (నిత్యత్వంలో) కూడా ఉన్నాడు. ఆయన సాగరము యొక్క దృష్టిలోనుండి జలాంతర్గామిలోని ఆయన కార్యాలు తీసికోబడ్డాయి. ఇవి మనకు ఎంతో గొప్ప సంబంధం కలిగియుంటాయి.

మొదటిది, ఆయన దృక్పథం మనకు లేదు గనుక, ఆయన కార్యాలను మనం గ్రహించలేము సరిగదా, కనీసం చూడను కూడా లేము. రెండవది, సృష్టిలో ఆయన చేతి పనిని తన ఫినిష్డ్ ప్రోడక్ట్ అయిన (కీర్తన. 19:1) ఎలా చూడగలమో, అలాగే ఆ జలాంతర్గమిని ఆయన ఎలా నడుపుతున్నాడో దానిని బట్టి చరిత్రలో ఆయన ప్రసన్నతను తెలిసికోగలం. మూడవది, సాధారణమైన ప్రత్యక్షత (ప్రకృతి)లోను ప్రత్యేకించబడిన ప్రత్యక్షత (బైబిలు)లోను దేవుని సృష్టి కార్యమును చూడగలమో అలాగే ఆయన చరిత్ర కార్యమును కూడా చూడగలం. సాధారణమైన చరిత్రలో ఆయన పనిని మనం గుర్తించడం కష్టం కావచ్చు, కాని ఏర్పరచుకున్న తన ప్రజలతో ఆయన వ్యవహారం ప్రత్యేకించిన బైబిలు వర్ణనలలో చూపించబడ్డాయి. గనుక, దేవుడు చరిత్రలో యాక్టివ్‌గా ఉన్నట్టు ఆలోచించడానికిగాను మనం బైబిలు వైపుకు తిరుగుదాం.

## చరిత్రలో దేవుడు

బైబిల్లో ఆశ్చర్యమైన దానిని కనుగొంటాం. చరిత్ర అనేది కేవలం ఒక దానివెంట ఒకటి జరుగుతూ వచ్చిన సంఘటన రికార్డుకంటె మించినదైయున్నట్టు కనుగొంటాం. ఉద్దేశంయొక్క భావన అందులో ఉంది. మనతో దేవునికి గల పూర్వోత్తర సంబంధం మొదటిగా సృష్టి సందర్భం. ఇప్పుడు అది చారిత్రక సంబంధమైయుంది. మొదటి సంబంధం పాపమువలన చెడగొట్టబడినా, దేవుడు మనమీద ఆశ వదులుకోలేదు. రెండవ పూర్వోత్తర సందర్భం పాపమునుండి తప్పించుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. అందువలన, చరిత్ర తరచుగా "రక్షణ చరిత్ర"[1] అని పిలువబడుతుంది. చరిత్రలో ఉన్న ప్రతిదీ రక్షిస్తుందని దీని అర్థం కాదు, చరిత్రలో దేవునికి రక్షించే ఉద్దేశం ఉంది.

చరిత్రలో రక్షించే ఈ ఉద్దేశము ఘనమైన తన నమూనాను సఫలం చేయడానికి జనులను నడిపించేదిగా కొన్నిసార్లు గమనించబడింది. తనను, తన కుటుంబాన్ని, భూమి మీద జీవము గలిగి చలించు ప్రాణ జాతిని రక్షించుకొనడానికిగాను ఓడను నిర్మించుకునేలా దేవుడు నోవహుకు ఆజ్ఞాపించాడు. నోవహునకును అతని కుటుంబానికిని అది శుభవార్తయే, కాని మానవ జాతికి అది యింకను శ్రేష్ఠమైన వర్తమానమే. దుష్టత్వము శుద్ధీకరింపబడింది, ప్రాణము మిగిలించబడింది (ఆది. 6:1-9:17). దేవుడు నోవహును రక్షించాడు, అయితే ఆయనకు యింకను గొప్ప ఏర్పాట్లు నిలువలో ఉన్నాయి.

తన దేశమును తన బంధు జనమును విడిచి తానెరుగని దేశానికి పయనించుమని దేవుడు అబ్రామును ఆదేశించాడు. అసాధారణమైన దానిని చేయుమని దేవుడు ఈ

మనిషినే ఎందుకు డైరెక్ట్ చేశాడు? “హెచ్చింపబడిన పితరుడు” అనే భావముగల అబ్రామును “జనుములకు తండ్రి” అనే “అబ్రాహాము”గా మార్చి, అతని ద్వారా భూమిమీదనున్న సమస్త జనములను ఆశీర్వదించాలని దేవుని ఏర్పాటైయుంది. అబ్రాహాము హెబ్రీయుడై, హెబ్రీయులకు తండ్రియయ్యాడు (ఆది. 12:1-4; 14:13; యెషయా 41:8), మరియు కడకు, మెస్సీయా అయిన యేసుకు (*yeshua hammashiach*) తన్ను లోబరచుకొన్న ప్రతి వ్యక్తి అబ్రాహాము సంతతిగా చేయబడ్డాడు (గలతీ. 3:26-29). చరిత్రయొక్క నడక దేవుని చేతులలో ఉంది.

అబ్రాహాము యొక్క ముదిమనమడగు యోసేపు, సంభవాలతో నిండిన ఎదురు చూడని జీవితాన్ని జీవించాడు. కనానులో ఉండే తిరుగుడు జాతికి ప్రధానుని కుమారుడు ఫరో ఆర్మీ కమాండర్ యింట బానిసయౌతాడని ఎవనికి తెలుసు? ఈ హెబ్రీ బానిస కనికరింపబడకయే అవమానపరచబడి చెరసాలలో వేయబడతాడనీ, ఫరోను మినహాయించి, ఐగుప్తులో ఉన్న బహు అధికారపు స్థానానికి చివరిగా హెచ్చింపబడతాడని ఎవడు ఎదురు చూచాడు? హెబ్రీయులైన, దేవుని ప్రజలను ఆపదలోనుండి తప్పించేవాడని ఎవడు ముందుగా చెప్పగలిగియుండేవాడు?

దేవుడు చరిత్రలో పని చేసే విధానం సాధారణంగా చూడడం అసాధ్యమే. ఏదియెలాగున్నా, ఆయన కరుణాహస్తాన్ని మనం కానలేకయున్నంత మాత్రాన అది పని చేయడంలేదని దాని అర్థం కాదు. యోసేపు జీవితంలోని దేవుని డైరక్షన్ యోసేపును రక్షించేదానికంటెను మించినదైయుంది (ఆది. 45:4-15). తన ప్రజలైన వారిని భద్రపరచడానికి మరియు వారిని స్థిరపరచడానికి అది ఉపయోగింపబడింది!

నమ్మశక్యముకాని సంభవాలతో ఐగుప్తు యొక్క మహా గొప్ప శక్తి హీనపరచబడింది. జన్మ సమయములో హెబ్రీ శిశువైన మోషే మరణ దండన క్రింద ఉండడు, అలాగే తక్కిన హెబ్రీ శిశువులు కూడా. నైలు నదిలో ఫరో కుమార్తెచే కనుగొనబడడంచే అతడు మరణంనుండి తప్పించబడడమనేది సహజమైన సంభవం కాదు. బానిసలుగా ఉన్న ఈ హెబ్రీ కుమారుడు రాజ నగరిలో పెంచబడ్డాడు. యూదుల చరిత్రకారుడైన జోసీఫస్, క్రైస్తవ రచయితయైన టెర్టూలియన్[2] మోషేను గూర్చి వ్రాశారు. మోషే ఐగుప్తు సైన్యంలో గొప్ప సైన్యాధిపతిగా ఉండి ఐతియొపీయులమీద యుద్ధ విజయం సాధించినట్టు వారు దృఢపరచారు.[3] మోషే సీనాయి ప్రాంతానికి పరవాసిగా పారిపోయి ఎనుబది ఏండ్ల ప్రాయం వచ్చేవరకు లోకపు వ్యవహారాల్లోనుండి వేరు చేసికొన్నాడు.

అరణ్యంలో, తన ప్రజలను ఐగుప్తునుండి స్వతంత్రులుగా ఉండేలా తోడుకొని రమ్మని అతడు దేవుని ఉత్తరువును పొందాడు. ఏమి చేయాలో ఐగుప్తు ఫరోకు గొర్రెలు కాయువాడు చెప్పడాన్ని ఊహించు! తన బానిసల సమూహాన్ని పంపడానికి ఫరో నిరాకరిస్తాడు. ఏదియెలాగున్నా, గొప్ప కష్టం, నాశనం సంభవించి - ఐగుప్తులోని ప్రతి యింటను గొప్ప దుఃఖము సంభవించిన మీదట - వారిని పోనిచ్చాడు. బానిసలుగా ఐగుప్తును విడిచిపోయిన హెబ్రీయులు, సీనాయి కొండవద్ద స్వతంత్ర దేశంగా రూపొందారు. చరిత్ర మార్గం మలుపు త్రిప్పబడింది. మరోసారి, చారిత్రకమైన దేవుడు ఆయన శక్తిని, కరుణా హస్తాన్ని కనుపరచాడు (నిర్గమ. 3-20).

యెహోవా క్రియలు గొప్పవి;
వాటియందు ఇష్టముగలవారందరు వాటిని వివరించుదురు.
ఆయన కార్యము మహిమా ప్రభావములుగలది;
ఆయన నీతి నిత్యము నిలుకడగా నుండును.
ఆయన తన ఆశ్చర్యకార్యములకు జ్ఞాపకార్థ సూచనను నియమించియున్నాడు;
యెహోవా దయాదాక్షిణ్యపూర్ణుడు.
తనయందు భయభక్తులుగలవారికి ఆయన ఆహారమిచ్చియున్నాడు;
ఆయన నిత్యము తన నిబంధన జ్ఞాపకము చేసికొనును.
ఆయన తన ప్రజలకు అన్యజనుల స్వాస్థ్యము అప్పగించియున్నాడు.
తన క్రియల మహాత్మ్యమును వారికి వెల్లడిచేసియున్నాడు,
ఆయన చేతి కార్యములు సత్యమైనవి న్యాయమైనవి.
ఆయన శాసనములన్నియు నమ్మకమైనవి;
అవి శాశ్వతముగా స్థాపింపబడియున్నవి …
సత్యముతోను యథార్థతతోను అవి చేయబడియున్నవి;
ఆయన తన ప్రజలకు విమోచనము కలుగజేయువాడు;
తన నిబంధన ఆయన నిత్యముగా ఉండ నిర్ణయించువాడు
(కీర్తన. 111:2–9).

---

సూచనలు

[1]Heinz Zahrnt, *The Question of God* (New York: Harcourt Brace Jovanovich, 1969), 287. [2]లాటిన్‌లో తొలి పెద్ద క్రైస్తవ రచయితలలో టెర్టూలియన్ ఒకడు. అతడు క్రీ.శ. రెండవ శతాబ్దపు చివరి కాలంలోను మూడవ శతాబ్దపు తొలి భాగంలోను జీవించాడు. [3]Josephus *Antiquities* 2.10 and foot-notes.